తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం

**1వ అంతస్తు, DTCP భవనం, AC గార్డ్స్, హైదరాబాద్ - 500 004.**

**అధికారిక ప్రకటన**

**నెం.1085/తె.రా.ఎ.సం.-పం.రా/2025** **తేదీ: 25.11.2025**

రాష్ట్ర ఎన్నికల సంఘం, తెలంగాణ రాష్ట్రం లోని గ్రామ పంచాయతీలకు, రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణ కొరకు 29.09.2025 తేదీన, నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-1 ద్వారా అధికారిక ప్రకటన జారీ చేసింది మరియు ఇట్టి అధికారిక ప్రకటన తేదీ. 29.09.2025 న గెజిట్ నెం.G-761/1 లో ప్రచురించబడింది.

తేదీ 09.10.2025 న నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-4 ద్వారా రాష్ట్ర ఎన్నికల సంఘం తదుపరి అధికారిక ప్రకటన జారీ చేసే వరకు నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-1, తేదీ.29.09.2025 ను నిలిపివేసినది.

ప్రస్తుతం, రాష్ట్ర ఎన్నికల సంఘం, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243-K మరియు తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం,2018, విభాగం 14లోని ఉప-విభాగం (2), విభాగం 15లోని ఉప-విభాగం (2), విభాగం 197 మరియు విభాగం 198 ద్వారా సంక్రమించిన అధికారములకు అనుగుణంగా తేదీ 29.09.2025 తో జారీచేసిన నోటిఫికేషన్ నెం. 660/TGSEC-PR/2023-1 మరియు తేదీ 09.10.2025 తో జారీచేసిన నోటిఫికేషన్ నెం.660/TGSEC-PR/2023-4 లను సవరించడం/రద్దు చేయడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం 2018 వ సంవత్సరం తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం లోని షెడ్యూల్ VIII లో గల ఈ క్రింద చూపబడిన గ్రామ పంచాయతీలు, అనగా -

1. ఇప్పటికే నిర్ణీత కాల పరిమితి ముగిసినటువంటి గ్రామ పంచాయతీలలో (గౌరవనీయ న్యాయస్థానాల ఉత్తర్వుల ప్రకారం ములుగు జిల్లా, మంగపేట మండలంలోని (25) గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లా, వి.సైదాపూర్ మండలంలోని (2) గ్రామ పంచాయతీలు, ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలంలోని (4) గ్రామ పంచాయతీలు మరియు పెనుబల్లి మండలం లోని (1) గ్రామ పంచాయతీ మినహా); మరియు ఏదేని కారణాల వలన ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించబడని గ్రామ పంచాయతీలలో; మరియు
2. కొత్తగా ఏర్పాటు చేయబడిన గ్రామ పంచాయతీలలో;

సర్పంచ్ మరియు వార్డు సభ్యులను ఎన్నుకోవలసినదిగా ఆయా గ్రామ పంచాయతీలలో నమోదైన ఓటర్లను ఇందుమూలముగా కోరనైనది. సదరు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ఎన్నికల కార్యక్రమ వివరాలు అనుబంధం-I లో ప్రకటించనైనది.

ప్రతి జిల్లాలో రెవెన్యూ డివిజన్ వారీగా, **మూడు** విడతలలో ఎన్నికలు నిర్వహించబడు మండలములు, వాటి గ్రామ పంచాయతీలు మరియు అందులోని వార్డుల వివరములు అనుబంధం -II లో ప్రకటించనైనది.

**సం/- ఐ.రాణి కుముదిని**
**రాష్ట్ర ఎన్నికల కమిషనర్**
**తెలంగాణ**

//ధృవీకరించనైనది//

కార్యదర్శి (FAC)

**అనుబంధము – I**

**రెండవ సాధారణ గ్రామ పంచాయతీ ఎన్నికలు, 2025**

**ఎన్నికల వివరములు**

| క్రమ. సం. | ఎన్నికల కార్యక్రమము | మొదటి విడత | రెండవ విడత | మూడవ విడత |
|---|---|---|---|---|
| 1 | (ఎ) 2018 తెలంగాణ పంచాయతీ రాజ్ ఎన్నికల నిర్వహణ నియమావళిలోని 5వ నియమం ప్రకారంగా రిటర్నింగు అధికారిచే ఎన్నికల నోటీసును జారీ చేయవలసిన తేదీ | **27.11.2025 (గురువారము)**<br>(ఉ. 10.30 గం. నుండి సా. 5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | **30.11.2025 (ఆదివారము)**<br>(ఉ. 10.30 గం. నుండి సా. 5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) | **03.12.2025 (బుధవారము)**<br>(ఉ. 10.30 గం. నుండి సా. 5:00 గం. ల వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చును) |
| | (బి) రిటర్నింగు అధికారిచే వార్డు వారీ గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితా ప్రదర్శించవలసిన తేదీ | **27.11.2025 (గురువారము)** | **30.11.2025 (ఆదివారము)** | **03.12.2025 (బుధవారము)** |
| 2 | నామినేషన్లను దాఖలు చేయుటకు ఆఖరి తేదీ | **29.11.2025 (శనివారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) | **02.12.2025 (మంగళవారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) | **05.12.2025 (శుక్రవారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) |
| 3 | నామినేషన్ల పరిశీలన | **30.11.2025 (ఆదివారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) | **03.12.2025 (బుధవారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) | **06.12.2025 (శనివారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) |
| 4 | చెల్లుబాటైన నామినేటెడ్ అభ్యర్థుల జాబితా | **30.11.2025 (ఆదివారము)**<br>(సా: 5:00 గం.ల తర్వాత) | **03.12.2025 (బుధవారము)**<br>(సా: 5:00 గం.ల తర్వాత) | **06.12.2025 (శనివారము)**<br>(సా: 5:00 గం.ల తర్వాత) |
| 5 | అప్పీళ్ళకు చివరి తేదీ | **01.12.2025 (సోమవారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) | **04.12.2025 (గురువారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) | **07.12.2025 (ఆదివారము)**<br>(సా: 5:00 గం.ల వరకు) |
| 6 | అప్పీళ్ళ పరిష్కరణకు చివరి తేదీ | **02.12.2025 (మంగళవారము)**<br>(సా: 5:00 గం.ల లోపు) | **05.12.2025 (శుక్రవారము)**<br>(సా: 5:00 గం.ల లోపు) | **08.12.2025 (సోమవారము)**<br>(సా: 5:00 గం.ల లోపు) |
| 7 | అభ్యర్థిత్వము ఉపసంహరణకు చివరి తేదీ | **03.12.2025 (బుధవారము)**<br>(మ: 3:00 గం.ల లోపు) | **06.12.2025 (శనివారము)**<br>(మ: 3:00 గం.ల లోపు) | **09.12.2025 (మంగళవారము)**<br>(మ: 3:00 గం.ల లోపు) |
| 8 | పోటీ చేయు అభ్యర్థుల జాబితా ప్రచురణ చేయు తేదీ | **03.12.2025 (బుధవారము)**<br>(మ: 3:00 గం.ల తర్వాత) | **06.12.2025 (శనివారము)**<br>(మ: 3:00 గం.ల తర్వాత) | **09.12.2025 (మంగళవారము)**<br>(మ: 3:00 గం.ల తర్వాత) |

| | | | | |
|---|---|---|---|---|
| 9 | పోలింగు నిర్వహించబడు తేదీ | **11.12.2025 (గురువారము)** (ఉ. 7:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు) | **14.12.2025 (ఆదివారము)** (ఉ. 7:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు) | **17.12.2025 (బుధవారము)** (ఉ. 7:00 గం.ల నుండి మ. 1:00 గం.ల వరకు) |
| 10 | ఓట్ల లెక్కింపు జరుపు తేదీ | **11.12.2025 (గురువారము)** (మ. 2:00 గం.ల నుండి) | **14.12.2025 (ఆదివారము)** (మ. 2:00 గం.ల నుండి) | **17.12.2025 (బుధవారము)** (మ. 2:00 గం.ల నుండి) |
| 11 | ఫలితాల ప్రకటన చేయు తేదీ | ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అదే రోజు ఫలితాలను ప్రకటించవలసి ఉంటుంది. | ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అదే రోజు ఫలితాలను ప్రకటించవలసి ఉంటుంది. | ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయిన వెంటనే అదే రోజు ఫలితాలను ప్రకటించవలసి ఉంటుంది. |
| 12 | (ఎ) 2018, తెలంగాణ పంచాయతీ చట్టం, 15(10) విభాగము ప్రకారము ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించవలసిన తేదీ | అదే రోజు ఫలితాలను ప్రకటించిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించాల్సి ఉంటుంది. | అదే రోజు ఫలితాలను ప్రకటించిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించాల్సి ఉంటుంది. | అదే రోజు ఫలితాలను ప్రకటించిన వెంటనే ఉప సర్పంచ్ ఎన్నికను నిర్వహించాల్సి ఉంటుంది. |
| | (బి) పైన పేర్కొన్న తేదీన ఏదేని కారణము వలన ఉప సర్పంచ్ ఎన్నిక జరగనట్లయితే, అట్టి గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వ సెలవు దినము అయినప్పటికినీ మరుసటి రోజు అట్టి ఎన్నికను నిర్వహించవలసి ఉంటుంది. | | | |

సం/- ఐ. రాణి కుముదిని
రాష్ట్ర ఎన్నికల కమీషనర్,
తెలంగాణ

హైదరాబాదు
ది:25.11. **2025**

//ధృవీకరించనైనది//

కార్యదర్శి (FAC)